డిసెంబర్ 30, 2016

RBI/2016-17/204
DCM (Plg) No.2142/10.27.00/2016-17

ద ఛైర్మన్ / మేనేజింగ్ డైరెక్టర్ /చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
ప్రభుత్వ రంగ బ్యాంకులు/ప్రైవేట్ రంగ బ్యాంకులు/విదేశీ బ్యాంకులు/
స్థానిక గ్రామీణ బ్యాంకులు/పట్టణ సహకార బ్యాంకులు/ రాష్ట్ర సహకార బ్యాంకులు
జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు

డియర్ సర్,

**ఏటీఎంల నుంచి నగదు ఉపసంహరణ- రోజువారీ పరిమితి పెంపు**

దయచేసి "బ్యాంక్ డిపాజిట్ అకౌంట్ల నుంచి నగదు ఉపసంహరణ - సడలింపు" పై మేము నవంబర్ 25, 2016 న జారీ చేసిన సర్క్యులర్ నెం. DCM (Plg) No. 1424/10.27.00/2016-17 ను గమనించండి.

2. ప్రస్తుత పరిస్థితిని సమీక్షించిన అనంతరం, ఏటీఎంల నుంచి రోజువారీ ఉపసంహరణ పరిమితిని (గతంలో ప్రకటించిన ఒక వారం మొత్తంలో ఉపసంహరించుకునే నగదు పరిమితులకు లోబడి) జనవరి 01, 2017 నుంచి ఒక కార్డుకు రూ.2,500 ఉన్న పరిమితిని రూ.4,500కు పెంచడమైనది. అయితే ఒక వారం మొత్తంలో ఉపసంహరించుకునే నగదు పరిమితిలో మాత్రం ఎలాంటి మార్పూ ఉండదు. ఇలాంటి నగదు పంపిణీ ఎక్కువగా 500 నోట్ల రూపంలో ఉండాలి.

3. మేము నవంబర్ 28, 2016 న జారీ చేసిన సర్క్యులర్ నెం. DCM (Plg) No. 1437/10.27.00/2016-17 ద్వారా నగదు ఉపసంహరణ పరిమితులలో ఇచ్చిన సడలింపులలో మాత్రం ఎలాంటి మార్పూ ఉండదు.

4. దయచేసి అందినట్లు తెలుపగలరు.

మీ విశ్వసనీయులు,

(పి. విజయ కుమార్)

చీఫ్ జనరల్ మేనేజర్